క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గండేడ్: మండలంలోని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ నాగలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ఇంతియాజ్ శనివారం పరిశీలించారు. వసతులపై వివరాలు సేకరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న కేంద్రాలను పరిశీలించనున్నట్లు తహసీల్దార్ ఈ సందర్భంగా వివరించారు.

రెండు డెంగీ కేసులు నమోదు



దేవరకద్ర: మండల కేంద్రంలోని దళితవాడలో ఒక డెంగీ కేసునమోదు కావడంతో అధికారుల అప్రమత్తం అయ్యారు. శనివారం పరిసరాలను శుభ్రం చేయించి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ విజయలక్ష్మి, ఈఓ సీత్యానాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: డెంగీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి విజయలక్ష్మి తెలిపారు. శనివారం చిన్నమేగ్యాతండాలో డెంగీ కేసు నమోదైన నేపథ్యంలో దోమల నివారణ మందు పిచికారీ చేపట్టారు. సిబ్బంది శరబలింగం, మాన్యనాయక్ తదితరులు ఉన్నారు.

సొంత డబ్బులతో పింఛన్లు

అడ్డాకుల: మండల పరిధిలోని పలువురికి జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు. అడ్డాకులకు చెందిన షాహీన్‌బేగం, కురుమూర్తిలకు చెరో రూ.2వేలు, ఉప్పరి రాంచంద్రయ్య వైద్య ఖర్చులకు రూ.3వేలు, చిన్నమునుగల్‌ఛేడ్ గ్రామానికి చెందిన అంజనేయులుగౌడ్‌కు రూ.2వేలను పింఛన్ల రూపంలో స్థానిక నాయకులతో అందజేయించారు. మండల కోఆప్షన్ ఖాజాషెహరీ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, దేవేందర్‌రెడ్డి, లతీఫ్‌పాషా, పెద్ద రాములు, ఎర్రన్న తదితరులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రాజాపూర్: సస్యరక్షణ చర్యలు తీసుకుని రైతులు పంటలను కాపాడుకోవాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త భరత్‌భూషన్ పేర్కొన్నారు. శనివారం మల్లేపల్లిలో పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయ అధికారి నరేందర్, ఏఈఓ ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహం పునఃప్రతిష్ఠించాలి

జడ్చర్ల టౌన్: చాకలి ఐలమ్మ విగ్రహానికి బంధ విముక్తి చేయాలని నేషనల్ దోభీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా విగ్రహాన్ని తొలగించి పోలీస్‌స్టేషన్‌లో దాదాపు రెండేళ్లుగా చెట్టుకు కట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విగ్రహాన్ని ఐలమ్మ వర్ధంతి వరకు పునః ప్రతిష్ఠ చేయకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి, బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

మూత్రశాలలు ప్రారంభం

అడ్డాకుల: కందూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్‌బీసీ ద్వారా స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంలో భాగంగా రూ.3.35లక్షలతో మూత్రశాలలను నిర్మించారు. నిర్మాణం పనులు పూర్తి కావడంతో శనివారం తహసీల్దార్ ఘన్సీరాం, స్థానిక సర్పంచ్ శ్రీకాంత్, హెచ్ఎం రాణిమాలినీదేవి ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు పాపు, మురళీధరణ్‌ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

'ముదిరాజ్‌లను సీఎం అవమానించారు'

మిడ్జిల్: ముదిరాజ్‌లకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకుండా అవమానించారని ఆరోపిస్తూ శనివారం రాత్రి కంచన్‌పల్లిలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చెన్నయ్య, కృష్ణయ్య,రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రీడలకు సహకారం అందించాలి

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో త్వరలో జరిగే అండర్ 14, 17 క్రీడలు విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకారం అందించాలని హెచ్ఎం అబ్దుల్ హక్ శనివారం సర్పంచ్‌లను కోరారు. స్థానిక నాయకులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలకు మంజూరైన టీవీని ఆవిష్కరించారు.

మండలంగా ప్రకటించాలి

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని చేపట్టిన రిలేదీక్షలు శనివారం కొనసాగాయి. మండలసాధనసమితి కన్వీనర్ రామునాయక్, సర్పంచ్ ఆంజనేయులు, మాజీసర్పంచ్ శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

కోటి వృక్షార్చనతో పచ్చదనం



దేవరకద్రలో మొక్కలు నాటుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

దేవరకద్ర: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చనతో పల్లెలు, పట్టణాలన్నీ పచ్చదనంతో నిండాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో కోటి వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెట్లు ఎక్కువగా పెరగడం వల్ల వాతావరణ కాలుష్యం నివారించవచ్చన్నారు. ఎంపీపీ రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, ఈఓ సీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలోని ఠాణా ఆవరణలో శనివారం స్థానిక పోలీసులు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ మాధవరెడ్డి, ఏఎస్ఐ మన్నెం, హెడ్ కానిస్టేబుళ్లు నర్సిములు, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు స్వప్న, శంకర్, రాజు, వెంకట్రాములు, హోంగార్డు శ్రీనివాసులు ఉన్నారు.

బాలానగర్: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్యాణి, జిల్లా ప్లాంటేషన్ అధికారి సుష్మ, మండల ప్రత్యేక అధికారి భాబురావుతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీడీఓ కృష్ణారావు, ఎంపీఓ విజయ, ఏపీఓ రాజశేఖర్ రెడ్డి ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య కార్యక్రమం ప్రారంభించారు. మండలంలో 32,930 మొక్కలు శనివారం ఒకేరోజు నాటినట్లు వారు వివరించారు. వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి, ఎస్ఐ పురుషోత్తం, ఏపీఓ జ్యోతీ, నవాబుపేట సర్పంచ్ గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజాపూర్: మండల తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కప్పెరిబచ్చిరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోడూర్‌లోని కేజీబీవీలో..



జిల్లాకేంద్రంలో..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవంలో భాగంలో పట్టణంలోని 49 వార్డుల పరిధిలో శనివారం 50,668 మొక్కలను నాటారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్, కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, డిప్యూటీ ఈఈ బెంజిమన్, ఏఈ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి విజయ్‌భాస్కర్, వైస్ ఎంపీపీ కృష్ణయ్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ రూరల్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ కోడూర్ కస్తూర్బాలో మొక్కలు నాటారు. ఎంపీపీ సుధాశ్రీ, ఎంపీడీఓ జ్యోతి, సర్పంచ్ బి.శ్రీకాంత్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ నర్సిములు, సింగిల్‌విండో డైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, మన్యంకొండ పాలక మండలి సభ్యుడు చిన్నయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్‌లో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

మహమ్మదాబాద్: కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలను ప్రజలు నమ్మవద్దని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో 69మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను, అదేవిధంగా దివ్యాంగులకు కొత్తగా పెంచిన పింఛన్లు అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. చిన్నాయపల్లిలో గొర్రెలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు వర్తింపజేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశ్వర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు సలీం, సర్పంచ్ పార్వతమ్మ, మధులత, నాయకులు పాల్గొన్నారు.

వెన్నాచేడ్‌ను మండలంగా ఏర్పాటు చేయాలి

గండేడ్: వెన్నాచేడ్‌ను మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి నాయకులు శనివారం వినతిపత్రం సమర్పించారు. శనివారం మహమ్మదాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను పలు గ్రామాల ప్రజలు కలిసి విన్నవించుకున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి: కలెక్టర్



జడ్చర్లలోని ఇందిరానగర్ పోలింగ్ కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్ రవినాయక్

జడ్చర్ల టౌన్: కొత్తగా ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, సరిచూసుకోవటం వంటివి చేపట్టేందుకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార రోజులు వినియోగించుకోవాలని కలెక్టర్ రవి నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్, కావేరమ్మపేట పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమ రోజులుగా నిర్వహించనున్నట్లు వివరించారు. నాలుగు రోజుల్లో కేంద్రాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా చనిపోయిన వారి పేరు తొలగించేందుకు తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రం బీఎల్‌ఓలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ మోహన్‌రా వు, జడ్చర్ల తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆస్పత్రి తనిఖీ

పాలమూరు: అప్పన్నపల్లిలో పల్లె దవాఖానను శనివారం కలెక్టర్ జి.రవినాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానికంగా అందుతున్న ఓపీ, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

నవాబుపేట: ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ మల్లికార్జునరావు సూచించారు. శనివారం లింగంపల్లిలో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కార్యక్రమాన్ని పరిశీలించారు.

అడ్డాకుల: తహసీల్దార్ ఘన్సీరాం కందూర్, పొన్నకల్, శాఖాపూర్, గుడిబండ గ్రామాల్లోచేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను శనివారం పరిశీలించారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



పాఠశాల అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్: ఎమ్మెల్యేగా తాను గెలుపొందినప్పటి నుంచి చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని శాసనసభ్యులు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కంచన్‌పల్లిలో మన ఊరు–మన బడి కింద దాదాపు రూ. 26లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల అదనపు గదులను, అదేవిధంగా ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన పీర్లమసీద్, యాదవసంఘం భవనం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కంచన్‌పల్లికి తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే బీటీ రోడ్డు వేయించినట్లు వివరించారు. అభివృద్ధికి చేస్తున్న తమకు అండగా నిలవాలన్నారు. అనంతరం వాడ్యాల్‌లో పాఠశాల ప్రహరీ ప్రారంభించారు. మిడ్జిల్‌లో ఆర్యవైశ్య సంఘం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, సర్పంచ్‌లు, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంఈఓ మంజులాదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు

మిడ్జిల్: చేవెళ్లలో శనివారం నిర్వహించిన బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి ఉన్నారు.

గండేడ్: చేవెళ్లలో నిర్వహించిన దళిత, గిరిజన డిక్లరేషన్ మహాసభకు గండేడ్ నుంచి శనివారం కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. పార్టీ అధ్యక్షుడు నర్సింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ క్రీడలు: జడ్చర్ల పట్టణంలో శనివారం జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటినట్లు ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ కె.రవికుమార్ తెలిపారు. ఆయా విభాగాల్లో పతకాలు సాధించినట్లు వివరించారు. మాస్టర్లు జి.కృష్ణయ్య, జహంగీర్ పాష ఖాద్రీ, రవినాయక్ పాల్గొన్నారు.

మోదీతోనే దేశం అభివృద్ధి



చిన్నచింతకుంట: ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే దేశం అభివృద్ధి చెందుతోందని కర్ణాటక ఎమ్మెల్సీ, మాజీఎంపీ తేజస్వీ గౌడ అన్నారు. మండలకేంద్రంలో శనివారం బీజేపీ ప్రవాస్ యోజనకు ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎగ్గని నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండలంలో నిర్వహించిన ప్రవాస్‌యోజన కార్యక్రమంలో శివమొగ్గ ఎమ్మెల్యే చెన్నబసప్ప పాల్గొని రామన్నపల్లి తండా, వింజామూర్‌లో పర్యటించారు. పార్టీ పరిస్థితులను కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, పేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రతంగ్‌పాండురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



హన్వాడ: నాయినోనిపల్లిలో శనివారం గ్రామస్తులు వర్షాలు కురవాలని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుంచి బిందెలతో నీటిని తీసుకువచ్చి శివలింగానికి అర్చన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కురిసిన వర్షం...

గండేడ్: మండలపరిధిలో దాదాపు నెలరోజుల తరువాత శనివారం వర్షం కురిసింది. దీంతో గండేడ్, వెన్నాచేడ్, రంగారెడ్డిపల్లి, జానంపల్లి, సల్కర్‌పేట్, లింగాయిపల్లి, తదితర గ్రామాల్లో మొక్కజొన్న, పత్తి, జొన్న తదితర పంటలను వేసిన రైతులకు ఊరట కలిగింది.

ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్‌గా జహీర్ అక్తర్



స్టేషన్ మహబూబ్‌నగర్: టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా సోహైల్ నియామకపత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా అక్తర్ రాష్ట్ర చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో నూతన నియామకాలు చేపట్టాలని కోరారు.

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ మండల మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా పోతన్‌పల్లికి చెందిన ఎండీ ఖాజా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో శనివారం డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా గౌస్ నియమితులయ్యారు. మండల నాయకులు విద్యాసాగర్, జగన్‌గౌడ్, రవినాయక్, నాగరాజు, ఖలీం అన్సారీ, అమీర్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

అడ్డాకుల: వర్నెకు చెందిన గొల్ల రాములమ్మకు కల్యాణలక్ష్మి ద్వారా చెక్కు మంజూరు కావడంతో శనివారం ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి అందజేశారు. ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు రంగన్నగౌడ్, తిమ్మాయిపల్లి తండా సర్పంచ్ కిషన్‌నాయక్ ఉన్నారు.

వసతులు కల్పించాలి

మహబూబ్‌నగర్ రూరల్: గాజులపేట ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాజుగౌడ్, మీడియా సెల్ జిల్లా కన్వీనర్ కోస్గి సతీష్‌కుమార్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని సూపరింటెండెంట్ శంభుప్రసాద్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో సరిపడా గదులు లేక చెట్ల కిందే బోధిస్తున్నారని వివరించారు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో 'నో బ్యాగ్ డే'



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక వార్డు నం.16 పరిధిలోని బోయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించారు. ఈ సందర్భంగా క్రియేటివ్ స్కిల్‌లో భాగంగా విద్యార్థులు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వెంకట్రాములు, ఇన్‌చార్జ్ హెచ్ఎం రాజవర్ధన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



బైపాస్ రోడ్డు డివైడర్ లో పెద్ద మొక్కను నాటి మట్టిని నింపుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వాతంత్ర్య వజ్రోత్సవం ముగింపులో భాగంగా శనివారం జిల్లాలో 4.20 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా బైపాస్ రోడ్డు డివైడర్‌లో పెద్ద మొక్కలను నాటారు. అలాగే ఎనుగొండలోని ఓ ఫంక్షన్ హాలులో మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ.పది కోట్ల విలువైన రుణాలకు చెక్కు అందజేశారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. హరితహారంలో భాగంగా ప్రతి గ్రామంతో పాటు మున్సిపాలిటీల పరిధిలో నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. దేశంలోనే అతి పెద్దదైన కేసీఆర్ ఎకో అర్బన్ పార్కును 2,097 ఎకరాల్లో ఏర్పాటు చేశామన్నారు. అంతేగాక 26 వేల ఎకరాల్లో సీడ్‌బాల్స్‌ను వేస్తూ వివిధ రకాల మొక్కలను పెంచామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జంగిల్ సఫారీ ఏర్పాటు చేశామని, ఇందుకు గాను రెండు వాహనాలను అతి త్వరలోనే రప్పిస్తున్నామన్నారు. అతిపెద్ద ఎంక్లోజర్‌లో వేయి పక్షులను వదులుతున్నామన్నారు.

❐ ఇకపై ఇళ్లు నిర్మించేవారు తప్పనిసరిగా మొక్కలు నాటడాన్ని పాటించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. కొత్త లే–అవుట్లకు, ఇంటి పర్మిషన్లకు ముందుగా మొక్కలు నాటే విధంగా నిబంధనలను విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మన్యంకొండలో రోప్‌వే తో పాటు ఎనిమిది లిఫ్టుల ద్వారా కొండపైకి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాకు మంజూరైన పనులన్నింటినీ స్థానిక ప్రజాప్రతినిధులు దగ్గరుండి పూర్తి చేయించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ జి.రవినాయక్, అడిషనల్ కలెక్టర్లు మోహన్ రావు, యాదయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, డీసీసీబీ ఇన్‌చార్జ్ చైర్మన్ కె.వెంకటయ్య, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ సత్యనారాయణ, జిల్లారైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్‌చైర్మన్ తాటి గణేష్‌కుమార్, జిల్లా అటవీ అధికారి సత్యనారాయణ, మత్స్య శాఖ ఏడీ రాధారోహిణి, డీపీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, మెప్మా పీడీ ఎంకేఐ అలి, డీఎంసీ శివకుమార్, కౌన్సిలర్లు మూషా నరేందర్, వజిన తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం



నిరాహారదీక్షలో మాట్లాడుతున్న రాములు

జడ్చర్ల టౌన్: రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినా పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు ఆరోపించారు. ఇప్పటికైనా అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్‌లు, గృహలక్ష్మి పథకం, రేషన్‌కార్డులు అందజేయాలని సీపీఎం ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరాహారదీక్షను ఆయన ప్రారంభించి పేర్కొన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. దీక్ష చేపట్టిన నాయకులకు సీపీఎం జిల్లా నాయకుడు దీప్లానాయక్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం పలికారు. జగన్, నాగరాజు, సత్తయ్య, లక్ష్మీదేవి, మున్నా పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శశిరేఖ

మిడ్జిల్: గ్రామాల్లో ప్రజల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ సూచించారు. శనివారం ఎంపీపీ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారులు నివేదికలను చదవి వినిపించారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు, అడిగిన సమస్యలకు జవాబులు చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జెడ్పీటీసీ, ఎంపీపీ అన్నారు. తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ సాయిలక్ష్మి, వైస్ ఎంపీపీ తిరుపతమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలని ఆశావర్కర్ల ధర్నా



అడ్డాకులలో ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

అడ్డాకుల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్‌సీ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. శశికళ, తార, హైమావతి, శ్యామలత ఉన్నారు.

మిడ్జిల్: మండలంలోని ఆశ కార్యకర్తలు శనివారం తహసీల్దార్ రాజునాయక్ వినతి పత్రం ఇచ్చారు. లక్ష్మి, యాదయ్మ, బాలమణి, నర్మద ఉన్నారు.

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆశావర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ పట్టణ నాయకుడు జి.రాజ్‌కుమార్, ఆశవర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన డిమాండ్ చేశారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. భాగ్య, చంద్రలేఖ, యాదమ్మ, నిర్మల, సంధ్య పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్, బీజేపీలవి నాటకాలు'

స్టేషన్ మహబూబ్‌నగర్: బీఆర్‌ఎస్, బీజేపీల నాటకాలని, ప్రజలు గమనిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు వచ్చినప్పుడల్లా పీఎంమోదీ, హోంమంత్రి అమిషాలు ఇక్కడి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతున్నదని, కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్‌ఎస్‌కు ఏటీఎంగా మారిందని చెబుతున్నారని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ 12 శాతం రిజర్వేషన్లు అంటూ మైనార్టీలను మోసం చేసినట్లు తెలిపారు. ఎన్పీ వెంకటేశ్ బీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అని తిరిగి పార్టీలో చేరినట్లు వివరించారు.

ఆయనకు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికి సన్మానించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, పాల్గొన్నారు.

పాఠశాలలో బీరు సీసాలు



గండేడ్: పెద్దవార్వాల్ పాఠశాల ఆవరణలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బీరు సేవించి సీసాలను తరగతుల్లో విద్యార్థుల డెస్క్‌లపై ఉంచారు. కొన్నింటిని విసిరి పగులగొట్టారు. దీంతో శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గాజు ముక్కలు పిల్లలకు తగలకుండా శుభ్రం చేయించి బయటికి పడేయించారు. గేటు లేకపోవడం వల్లే బయటి వ్యక్తులు ఇలా చేస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రామస్తులు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.

చందాల సేకరణ

గండేడ్: వెన్నాచేడ్‌లో బొడ్రాయి, ధ్వజ స్తంభాల ప్రతిష్ఠాపన కోసం చందాల సేకరణ కొనసాగుతోంది. భాగంగా శనివారం మత్స్య సంఘం అధ్యక్షుడు గోపాల్ రూ. 21 వేలు గ్రామస్తులకు అందజేశారు. సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీటీసీ రేణుక పాల్గొన్నారు.